జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




# సిఎం పైలెట్ ప్రజావాణి కార్యక్రమం

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సి ఎం పైలెట్ ప్రజావాణి జిల్లా స్థా యి కార్యక్రమంలో వివిధ శాఖ లకు సంబంధించిన అప్పీల్ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రా జర్షి షా స్వయంగా పరిశీ లిం చారు.ఈ సందర్భంగా మండల్ లెవెల్ లో పరిష్కారం కానీ ద రఖాస్తులు జిల్లా లెవెల్ లో పైలె ట్ ప్రజావాణి నిర్వహించారు. ఇందులో నార్నూర్, ఉట్నూర్, జైనథ్, అదిలాబాద్ రూరల్ కు సంబంధించిన 38 మంది అర్జీ దారులు తమ అర్జీలతో సమ స్యల పరిష్కారానికి కలెక్టర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుం డి మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది.

# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్ర భుత్వ అభివృద్ధి పనులను వే గ వంతంగా, త్వరితగతిన పూ ర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా ఆదేశించారు. శు క్రవా రం జిల్లా క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మహిళా శిశు సంక్షేమశాఖ అ ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన వివిధ అభివృ ద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.



# జిల్లాలో గంజాయిని కనుమరుగు చేస్తాం



జిల్లాలో గంజాయిని కనుమరు గు చేస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా అటవీ ప్రాం తం అయినందువల్ల అనేక మంది గంజాయిని సాగుచేస్తూ గుట్టు చప్పుడు కాకుండా విక్ర యిస్తున్నారని అటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తా మని అన్నారు.

- 627 గంజాయి మొక్కలు స్వా ధీనం
- గుడిహత్నూర్ మండలం తో షం శివారులో గంజాయి సాగు చేస్తున్న తండ్రి, ఇద్దరు కొడుకు లు
- రెండు కేసులు నమోదు, ఒకరీ అరెస్ట్, ఇద్దరు పరారీ
- బహిరంగ మార్కెట్లో పట్టుకున్న గంజాయి విలువ 62.7 లక్షలు
- సిసిఎస్, ఇచ్చోడ సర్కిల్ పో లీసుల స్పెషల్ ఆపరేషన్
- ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు
- గంజాయి పై సమాచారం అం దించిన వారికి రివార్డులు
- సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయి
- వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్

# దండోరా దలమైంది దమ్ము తిరుగుణా





నిన్ను వదిలే ప్రసక్తి లేదు నీ వెంటనున్నా ఆనా...యకుడికి నిద్ర ఉండదు

మాదిగలు అంటే అలుసా బలుపా లెక్క తేలాలి

లక్ష్మిని బదిలీ చేస్తే ఆ ప్లేస్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన టీచర్ని అపాయింట్మెంట్ చేయాలి

ఏంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాల నారాయణ

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** మాదిగలు అంటే అలుసా బలుపా లెక్క తేలాలని పొన్నాల నారాయణ కోరారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం చిన్న బెండారలో కుల వివక్షకు గురి అవుతున్న అంగనవాడి టీచర్ అని ఏంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాల నారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా కుల వివక్షను ఎదుర్కొంటూ తమ విధులను నిర్వర్తిస్తూ అంగన్వాడీ టీచర్ లక్ష్మీ వస్తున్నారు. ఈ మధ్యకాలంలో క్రొత్తగా ఎన్నుకోబడ్డ గ్రామ పటేల్ కొంతమంది లేబర్ పని చేసే వారిని త్రాగడానికి పడుకోవడానికి అంగన్వాడీ గదిని అడగడం జరిగింది. అందుకు టీచర్ నిరాకరించడంతో పగబట్టి ఏమి మాదిగ కులములో పుట్టినది మనసులో పెట్టుకొని అంగన్వాడికి విద్యార్థులను వెళ్లకుండా ఒకవేళ తల్లిదండ్రులు పటేల్ కు తెలవకుండా పంపిస్తే రూ.ఐదు వేల దండుగు అని బెదిరిస్తూ పిల్లలని రానికుండా చేస్తున్నారు .ఈ విషయం సిడిపిఓ ఆఫీస్ లో టీచర్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. గ్రామ పటేల్ కొంతమంది యవ్వనస్తులను తీసుకొని టీచర్ పైన ఆరోపణలు చేసి ఇక్కడినుండి ఆమెను పంపి వేయాలని, మాదిగ కులం వ్యక్తి వండిన వంట మేం తినుడా అని చెప్పి కొంతమంది కాంగ్రెస్ నాయకులను వెంటబెట్టుకొని కంప్లీట్ చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇంకా కుల వివక్షను పోషిస్తున్నారని అనుమనించారు. దీనికి సాదృశం మేము దీనిని కుల సంఘాలుగా వ్యతిరేకిస్తూ ఖండిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ నాయకులకు కుల వివక్ష లేకపోతే అదే గ్రామంలో గుడి దగ్గర మాదిగల చేత వండి పిచ్చి ఆ వండిన వంటను సహపంక్తి భోజనము ఏర్పాటు చేయాలి కుల నిర్మూలన అవగాహన మీటింగులు పెట్టాలి ఇగురపు లక్ష్మిని బదిలీ చేస్తే ఆ ప్లేస్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన టీచర్ని అపాయింట్మెంట్ చేయాలి. ఇది తమ ప్రధానమైన డిమాండ్ అని హెచ్చరించారు. కుల వివక్షను అంటరానితనాన్ని ప్రోత్సహించిన నాయకుల పైన సహకరించిన ఏ రాజకీయ పార్టీ నాయకులైన వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ప్రధానమైన డిమాండ్ అని పేర్కొన్నారు.పూర్తిస్థాయిలో వివరాలు తెలియాల్సి ఉంది.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు.!

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడు తూ. పోలీసు శాఖ తరపున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

## రేఖా అగర్వాల్ హత్య కేసులో నిందితుల కోసం గాలింపు

**మేడ్చల్ :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ని స్వాన్ లేక్ అపార్ట్మెంట్లోని 13వ అంతస్తులు జరిగిన రేణు అగర్వాల్ హత్య కేసు కు సంబంధించి దర్యాప్తు చేపట్టినట్లు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ వెల్లడించా రు. ఇంట్లో పని చేయడానికి వచ్చిన వ్యక్తి ఈ హత్యకు పాల్పడి ఉంటాడని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని అన్నారు. మహిళను కత్తితో పొడవడమే కాకుండా గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించామని మీడియాకు వెల్లడించారు.

# జిల్లాలోని అన్నీ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం



**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏ ఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహా ముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీబివి జూనియర్ కళాశాల భవన ప్రారంబోత్సవం, మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించ నున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించిటీచర్ల నియామకం చేపట్టామని, 10 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకుకాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నన్ను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మన ప్రాంతానికి పెద్ద ఎత్తున కెజిబివి, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు.విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు.గ్రామంలో ఒక్కరు చదువుకున్నా ... వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు.10 వతరగతి పరీక్షల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈ.జి.ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కోట రాజాబాపు, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతగాని తిర్మల సమ్మయ్య, డీఈఓ రాజేందర్, ఈ ఈలు, కెజిబివి ఎస్ ఓ పుష్పవతి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కవుల ప్రతిభను ప్రభుత్వం గుర్తించాలి

ప్రతి సంవత్సరం కవులను ప్రభుత్వం సత్కరించాలి సాహిత్య వేత్త కవి డాక్టర్. దామెర రాములు.

**నిర్మల్ సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతినిర్మల్** కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్మల్ జిల్లా కవులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వాలని కవులు, రచయితల ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి తీర్మానం చేసి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు కు వినతి పత్రం అందజేశారు. గొప్పకవులు,రచయితలు ఉన్నప్పటికీ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించటం లేదని గద్దర్, దాశరథి పేరున ఇచ్చే అవార్డులు ఇవ్వడం లేదని నిర్మల్ జిల్లా కవులు,రచయితలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నిర్మల్ జిల్లా రచయితలు ,కవులు మరియు కళాకారులు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గతంలో పలువురు ముఖ్య మంత్రులు. మంత్రులు నిర్మల్ కవుల గొప్పతనాన్ని, వారి సాహిత్య సౌరభాన్ని పలు సందర్భాలలో ప్రస్తావించారని అవి దినపత్రికలలో వచ్చాయని గుర్తుచేశారు. నిర్మల్ జిల్లా కవుల సాహిత్యానికి దేశ విదేశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని అన్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా చేయి తిరిగిన అనేక మంది కవులు గొప్ప గొప్ప వేదికల పై అనేక సందర్భాలలో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని వారు తెలిపారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన కవులను ప్రస్తుత ప్రభుత్వాలు గుర్తించకపోవటం శోచనీయమని పేర్కన్నారు. వచన కవిత్వం, పద్యకవిత్వం, వ్యాసాలు, కథలు,కథానికలు, రేడియో ప్రసంగాలు, తార్కిక వ్యాసాలు, చరిత్రలు, గ్రంథాలు రాసిన కవులకు నిర్మల్ నిలయమని వివరించారు. ఇతర వ్యాపకాలను పక్కన పెట్టి గత నాలుగు దశాబ్దాలుగా కేవలం సాహిత్యాన్ని, తమ శ్వాసగా, ఊపిరిగా రచనలు కొనసాగిస్తున్న అనేక మంది కవులున్నారని, సామాజి




స్పృహతో, సమాజ సంక్షేమం కోసం, అభ్యుదయ భావాలు కలిగి, పీడిత ప్రజల పక్షాన నిలబడి వారిని చైతన్య పర్చటంలో త్యాగాలు చేసిన కవులు సహితం నిరాధరణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్స్ రే,రంజని కుందుర్తి సినారే అవార్డులు అందుకున్న నిర్మల్ కవులున్నారని వారు పేర్కొ న్నారు. జిల్లాలలో ఉన్నంత మాత్రాన రాష్ట్ర కమీటీ దృష్టిలో పడటం లేదని, జిల్లాలలో ఉండటం తమ శాపమా? అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిర్మల్ కవులు, రచయితలు, కళాకారులు, కార్టునిస్టుల ప్రతిభను గుర్తించి భవిష్యత్తులో ఇవ్వబోయే అన్ని రకాల అవార్డుల ఎంపికలో నిర్మల్ ను దృష్టిలో ఉంచుకోవాలని నిర్మల్ జిల్లా కవులు, రచయితలు, కళాకారులు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించిన వారిలో సీనియర్ కవులు డాక్టర్ దామెర రాములు, పత్తి శివప్రసాద్, డాక్టర్ యు. కృష్ణంరాజు , నేరెళ్ళ హన్మంతు తదితరులు ఉన్నారు. అంతకు ముందు నిర్మల్ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ దామెర రాములు అధ్యక్షతన జరిగిన కవులు ,రచయితలు,కళాకారుల, కార్టునిస్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. నిర్మల్ కవుల గొప్పతనాన్ని ప్రభుత్వం గు ర్తించాలని తీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు.

# సీతారాం ఏచూరికి జిల్లా కార్యాలయంలో నివాళులు




**నిర్మల్, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి** నిర్మల్ కేంద్రంలో ఈరోజు సీపీఎం ఆల్ ఇండియా పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫసి ఉద్దీన్ మరియు పట్టణ కార్యదర్శి తొడసం.శంభు మాట్లాడుతూ సీతారాం ఏచూరి చిన్న వయస్సు నుండే కమ్యూనిస్ట్ ఉద్యమంలో ప్రవేశించి, సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేశారు. ఆయన నిర్మాణ సిద్ధాంతకర్త, సెక్యులర్ దృక్పథానికి అంకితభావి. అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలతో సమన్వయం కల్పించడంలో, పెట్టుబడిదారీ విధానం, నయ ఆర్థిక విధానాలు సామాన్య ప్రజలకు కలిగించే నష్టాలను తెలియజేయడంలో అగ్రగామిగా నిలిచారు అని తెలిపారు. సీతారాం ఏచూరి 2015లో సీపీఎం ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించి 2022 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఈ కాలంలో దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేశారు. ఆయన లోక్‌సభ, రాజ్యసభల్లో ఘనమైన పార్లమెంటరీ హాజరు, పటిష్టమైన వాదనలతో విశేష గౌరవం పొందారు. ప్రజల సమస్యలను ఎల్లప్పుడూ ముందుకు తెచ్చి, వామపక్ష రాజకీయాలకు స్పష్టమైన మార్గదర్శకత్వం చూపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కుడిమేత విజయ్తో పాటు జిల్లా, పట్టణ స్థాయి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ డిఈఓ ను కలిసిన టీజీవిపి నాయకులు.



**నిర్మల్, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి** నిర్మల్ కేంద్రంలో ఈ రోజు టీజీవిపి నాయకులు నిర్మల్ జిల్లా విద్యాధికారి భోజన్న ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## శిదిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను,కళాశాలలను పునః నిర్మించాలి.



సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలను కేటాయించాలి.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

**నిర్మల్, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి** నిర్మల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ శితిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిక్షించాలి మరియు ప్రభుత్వ కళాశాలలో శితిలావస్థకు చేరుకున్నాయి, శితిలావస్థకు గురైనా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల ను వెంటనే అధికారులు గుర్తించి కొత్త భవనాలు నిర్మించాలి కొత్త పాఠశాలలు మరియు హాస్టళ్ల నిర్మాణానికి నిధులు కేటాయిచాలని జిల్లా అదనపు కలెక్టర్ గారికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాష్, జిల్లా ఉప అధ్యక్షుడు అస్లాం, నాయకులు సన్నిహిత్, తదితరులు పాల్గొన్నారు

## బురద మయమైన రోడ్లు, పట్టించుకోని అధికారులు



**కడెం,సెప్టెంబర్12 (ప్రజా జ్యోతి):** గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కడెం మండలంలోని అనే క గ్రామాలలో రోడ్ల పరిస్థితి అ ధ్వాన్నంగా మారింది. కనీసం నడవడానికి కూడా వీలు లే కుండా రోడ్లు బురద మయంగా మారాయి. అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత వల్ల రోడ్లు అధ్వాన్నంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధర్మాజీపేట్ గ్రా మానికి రోడ్డ సౌకర్యం కల్పిం చాలని గ్రామస్తులు బురద మాయమైన రోడ్డుపై నిరసన తెలిపారు. ప్రభుత్వాలు మారి నా, పాలకులు మారినా తమ గ్రామానికి రోడ్డు లేక నిత్యం ప్రమాదాల అంచున ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడు తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డంతా గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురైనా, అధికా రులు పాలకులు పట్టించు కోక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించి గ్రామస్తుల ప్రధాన సమస్యను పరిష్కరిం చాలని గ్రామస్తులు కోరుతు న్నారు.

# జిల్లాలో గంజాయిని కనుమరు గు చేస్తాం






627 గంజాయి మొక్కలు స్వా ధీనం
గుడిహత్నూర్ మండలం తో షం శివారులో గంజాయి సాగు చేస్తున్న తండ్రి, ఇద్దరు కొడుకు లు
రెండు కేసులు నమోదు, ఒకరి అరెస్ట్, ఇద్దరు పరారీ
బహిరంగ మార్కెట్లో పట్టుకున్న గంజాయి విలువ 62.7 లక్షలు
సిసిఎస్, ఇచ్చోడ సర్కిల్ పో లీసుల స్పెషల్ ఆపరేషన్
ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు
గంజాయి పై సమాచారం అం దించిన వారికి రివార్డులు
సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయి
వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్

**అదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** జిల్లాలో గంజాయిని కనుమరు గు చేస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా అటవీ ప్రాం తం అయినందువల్ల అనేక మంది గంజాయిని సాగుచేస్తూ గుట్టు చప్పుడు కాకుండా విక్ర యిస్తున్నారని అటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తా మని అన్నారు. గంజాయి సా గుపై, విక్రయం పై కఠిన నిర్ణ యాలు తీసుకుంటు న్నట్లు ఆయన పేర్కొన్నారు. గుడి హత్నూర్ మండలం తోషం గ్రామంలో గంజాయి సాగు చే స్తున్న తండ్రి కొడుకుల పై కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేయగా మరో ఇద్దరు పరార్ లో ఉన్నారని ఆయన చెప్పా రు. సాగు చేస్తున్న గంజాయి మొక్కల విలువ దాదాపు 62. 7 లక్షలు ఉంటుందని, ఇచ్చోడ సర్కిల్ సిసిఎస్ పోలీసులు స్పె షల్ ఆపరేషన్ నిర్వహించి ఈ గంజాయి మొక్కలను స్వాధీ నం చేసుకున్నారని ఆయన పే ర్కొన్నారు.ఈ గంజాయి సాగు చేస్తున్న గుడిహత్నూర్ మండ లంలోని తోషం గ్రామానికి చెం దిన మర్సుకోల దేవ్ రావును అరెస్ట్ చేశామని, మర్సుకోల జగన్,మర్సుకోల నగేష్ లు పరారీలో ఉన్నారని చెప్పారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా రూపు మాపే దిశగా జిల్లా పోలీ స్ యంత్రాంగం అహర్నిశలు క ష్ట పడుతుందని, జిల్లాలో గం జాయి పండించే వారి పట్ల కఠి నంగా వ్యవహరిస్తూ చట్ట ప్ర కా రం చర్యలు తీసుకుంటుందని జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ తెలిపారు. జిల్లాను గం జాయి రహిత జిల్లాగా నిర్మిం చడం జరుగుతుందని, దానికి ప్రజల, ప్రతి ఒకరి సహకారం తప్పనిసరి అని, జిల్లా ఎస్పీ తె లిపారు. శుక్రవారం మధ్యా హ్నం గుడిహత్నూర్ పోలీస్ స్టే షన్ లో ఏర్పాటు చేసిన మీడి యా గుడిహత్నూర్ మండలం తోషం గ్రామ శివారులో తోషం గ్రామస్తులైన నిందితులు తమ పంటచేళ్లలో 627 (2-3 అడు గుల ఎత్తు ఉన్న గంజాయి మొ క్కలను సాగు చేస్తుండగా సిసి ఎస్, ఇచ్చోడ సర్కిల్ పోలీసు లు సంయుక్తంగా దాడి చేసి ప ట్టుకోవడం జరిగిందని జిల్లా ఎ స్పీ తెలిపారు. తక్కువ సమ యంలో ఎక్కువ డబ్బులు సం పాదించాలనే అత్యాశతో గం జాయి పండించడం జరిగింద ని, వీరిపై గంజాయి చట్టం ఎన్ డి పి ఎస్ ప్రకారం గుడి హ త్నూర్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పె డచెవిన పెడుతూ ఇలాంటి గం జాయి మొక్కల పెంపకం చేస్తు న్న వారిపట్ల జిల్లా పోలీస్ యం త్రాంగం కఠినంగా వ్యవహరి స్తుందని తెలిపారు. వీరికి ప్ర భుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగు తుందని తెలిపారు. ఇందులో మొదటి నిందితుడు దేవరావ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని, మిగి లిన ఇద్దరిని పట్టు కోవడంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి అన్వేషించడం జరుగుతుంద ని తెలిపారు. గంజాయి యు వత భవిష్యత్తును, జీవితాల ను నాశనం చేస్తుందని, గంజా యి వల్ల కలుగు అనర్థాలు ఎ న్నో ఉన్నాయని, గాంజాయి సే వించడం, వర్తకం చేయడం, రవాణా చేయడం, పండించ డం లాంటివి చేయకూడదని, ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగు తుం దని హెచ్చరించారు.పట్టుకున్న గంజాయి మొక్కల విలువ దా దాపు బహిరంగ మార్కెట్లో 62 లక్షల 70 వేల రూపాయల వర కు ఉంటుందని తెలిపారు. ఒక్కొక్క మొక్క పదివేల చొ ప్పున బహిరంగ మార్కెట్లో వి క్రయించడం జరుగుతుందని గంజాయి పండించడం పట్ల, మాదక ద్రవ్యాల పట్ల జిల్లా పో లీసు యంత్రాంగం అప్రమత్త తతో ఉంటూ గంజాయిని జి ల్లా నుండి తరిమి వేయడం ల క్ష్యంగా విధులను నిర్వర్తిస్తుం దని తెలిపారు. ప్రజలందరికీ జిల్లా ఎస్పీ సూచనలు ఇస్తూ గంజాయి పై ఎలాంటి సమాచా రం ఉన్నా 8712659973 నం బర్ కి వాట్సాప్ ద్వారా సమా చారం అందించ వచ్చని సమా చారం జిల్లా ఎస్పీకి నేరుగా అం దించబడుతుందని తెలిపారు. గంజాయిపై సమాచారం అం దించిన వారికి ప్రత్యేకంగా రి వార్డులను అందజేయడం జ రుగుతుందని, సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఇప్పటివరకు ఈ సంవత్సరం జిల్లాలో 120 గం జాయి కేసులు నమోదు కాగా అందులో 40 కిలోల వరకు ఎండు గంజాయి, 600 గంజా యి మొక్కలను స్వాధీనం చేసు కున్నట్లు, ఈ కేసులలో 240 మంది వరకు నిందితుల పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్ర శేఖర్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్ ఐ శ్రీకాంత్ సి బ్బం ది, సిసిఎస్ సిబ్బంది, తది త రులు పాల్గొన్నారు.

## జాం సాంఘిక గురుకుల పాఠశాల విద్యార్థుల కళ ప్రతిభ



**సారంగాపూర్, సెప్టెంబర్ 12 (ప్రజాజోతి)** పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష - నిర్మల్ జిల్లా స్థాయి కళా ఉత్సవం-2025 సంవత్సరంలో జరిగిన పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల జామ్ విద్యార్థులు,వివిధ పోటీలో పాల్గొని విజయాలు సాధించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రతిభావంతులైన విద్యార్థులు గ్రూప్ సాంగ్ విభాగంలో ప్రధానస్థానం సమీక్ష ఎంపీసీ,శ్రావణి ప్రధాన స్థానం ఎంపీసీ,ప్రధాన స్థానం నందిని, ప్రధాన స్థానం ఎంపీసీ వర్ష, విద్యార్థులకు ద్వితీయ బహుమతి లభించిందని విజువల్ మూడవ విభాగంలో సన పదవతరగతి విద్యార్థికి ద్వితీయ బహుమతి లభించిందని వీరి కృషి ,పట్టుదల, గురువుల మార్గదర్శకత్వం వలన ఈ విజయాలు సాధ్యమయ్యాయి అని విజయాలను సాధించిన విద్యార్థులను జాం పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత మరియు ఉపాధ్యాయ బృందం అభినందించరు.

## గ్రామీణ, పంచాయతీ శాఖల పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి**నిర్మల్ కేంద్రం లో ఈరోజు కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, అంగన్వాడి భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు స్వయంగా పనులను పర్యవేక్షించి, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులన్నింటిని సమయానికి పూర్తి చేయడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ చందునాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరదకు నష్టపోయిన పంట లపై అధికారుల నిర్లక్ష్యం



**కడెం,సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇయన వరదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు వందలాది ఎకరాలలో పంటలు కొట్టుకుపోయాయి. అనేక ఎకరాల చేలల్లో భూమిలో కోతకు గురయ్యాయి. చేతికి వచ్చిన పంటలు అందకుండా పోయాయి. పంటలన్నీ వరద లకు కొట్టుకుపోవడం వల్ల ఆందోళన చెందుతున్న రైతుల కు అధికారుల నిర్లక్ష్యం తోడవు తుంది.కడెం మండలం గంగాపూర్, కొత్రతండ,రానిగూడ గ్రా మాల్లో ఇటీవల వరదలకు కొట్టుక పోయిన పంటల నష్టం పై అధికారులు సర్వే చేయడం లేదని, రైతులు ఆందోళన వ్య క్తం చేశారు. సర్వే పట్ల అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చే స్తూ శుక్రవారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మం డల వ్యవసాయ అధికారి దినేష్ ను రైతులు నిలదీశారు. వర దలు వచ్చి దాదాపు ఒక నెల కావస్తున్నా అధికారులు నీట మునిగి నష్టపోయిన పంటల సర్వే చేయకపోవడం, వారి వి ధుల్లో నిర్లక్ష్యానికి నిదర్శనం అ న్నారు. సంబంధిత వ్యవసా య అధికారులు కనీసం గ్రామా ల్లో పర్యటించ లేదని వారు ఆ రోపించారు. పంటల నష్టం ప ట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై చర్య లు తీసుకోవాలని వారు ప్రభు త్వాన్ని కోరారు. దీనిపై మండ ల వ్యవసాయ అధికారి దినేష్ స్పందిస్తూ నష్టపోయిన పంట ల సర్వే చేసి ప్రభుత్వానికి నివే దికలు ఇస్తామని రైతులకు హా మీ ఇచ్చారు.

# జిల్లా విజిలెన్స్ మానేటీరింగ్ కమిటీ సభ్యులుగా బాలశంకర్ కృష్ణ నియామకం



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి )** గత కొంత కాలంగా ఆదిలాబా ద్ జిల్లాలో సామాజిక సేవలో పాల్గొంటూ, గత 26 సంవత్స పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలందిస్తున్న ఆది లాబాద్ కు చెందిన బాల శంక ర్ కృష్ణకు జిల్లా విజిలెన్స్, మా నిటరింగ్ కమిటీ లో జిల్లా అధి కారులు అవకాశం కల్పించా రు. పేదలకు ఆయన అంది స్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సభ్యుడిగా నియ మిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లో ఉమ్మడి ఇంచార్జ్ మంత్రి జూప ల్లి కృష్ణా రావు, పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్, ఆదిలా బాద్ శాసన సభ్యులు పాయ ల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ల సమక్షంలో నియామక పత్రం అందించారు. ఈ సంద ర్భంగా బాల శంకర్ కృష్ణ ఎన్నో సామాజిక పోరాటాలు ముం దుండే నాయకుడని, అణగారి న, అట్టడుగు వర్గాల అభ్యున్న తి కోసం ఉద్యమిస్తున్న ఆదర్శ వాది అని కొనియాడారు. విప త్తు సమయాలలో, ప్రభుత్వ ప థకాలు అమలులో, రక్తదాన శిబిరాలు, అనాథ అంత్యక్రియ లు చేస్తూ సామాజిక స్పృహ తో మెదిలే నాయకుడని, ఇ లాంటి కమిటీ లో ఆయన ఉం డాల్సిందే నని పేర్కొన్నారు. గ తంలో ఉత్తమ సేవకు ఎన్నో పురస్కారాలు అందుకున్నా రని కొనియాడారు.ఈ సంద ర్భంగా బాల శంకర్ కృష్ణ మా ట్లాడుతూ 15 సంవత్సరాల క్రి తం వారధి బెటర్ ఫర్ సొసైటీ అనే ఎన్జీవో ను స్థాపించి,ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని,రెడ్ క్రాస్ సొసైటీలో మేనేజింగ్ కమిటీ మెంబర్ గా 15 సంవత్సరాలుపనిచేయడం జరిగిందని, 75 వ సారి రక్తదా నం చేసినందుకు అప్పటి గవ ర్నర్ ఈ ఎస్ఎల్ నరసింహన్ చే తుల మీదుగా అవార్డు అందు కోవడం జరిగిందని, ఇప్పటి వ రకు 86 సార్లు వివిధ అత్యవస ర సమయాల్లో రక్తదానం చేయ డం జరిగిందని, నా లక్ష్యం 10 0 సార్లు రక్తదానం చేయాలని, నేత్రదానం, అవయవ దానా ల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించానని, తనను గుర్తిం చి మానిటరింగ్ కమిటీ సభ్య లుగా నియమించినందుకు జి ల్లా యంత్రాంగానికి కృతజ్ఞత లు తెలిపారు. తన బాధ్యత ల ను అంకితాభావంతో నిర్వర్తి స్తానని బాలశంకర్ కృష్ణ పేర్కొ న్నారు.

# సిఎం పైలెట్ ప్రజావాణి కార్య క్రమం

**జిల్లా స్థాయి అప్పీల్స్ పరిశీల న**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సి ఎం పైలెట్ ప్రజావాణి జిల్లా స్థా యి కార్యక్రమంలో వివిధ శాఖ లకు సంబంధించిన అప్పీల్ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రా జర్షి షా స్వయంగా పరిశీ లిం చారు.ఈ సందర్భంగా మండల్ లెవెల్ లో పరిష్కారం కానీ ద రఖాస్తులు జిల్లా లెవెల్ లో పైలె ట్ ప్రజావాణి నిర్వహించారు. ఇందులో నార్నూర్, ఉట్నూర్, జైనథ్, అదిలాబాద్ రూరల్ కు సంబంధించిన 38 మంది అర్జీ దారులు తమ అర్జీలతో సమ స్యల పరిష్కారానికి కలెక్టర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమ ఉదయం 10.30 గంటల నుం డి మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది. ఆయా శా ఖలకు, రెవెన్యు కు సంబంధిం చిన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తుదారుని యొక్క సమ స్య ను బట్టి పరిష్కారానికి వా రం, పక్షం, నెల రోజులలో దర ఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కారం చూపాలని సంబ ధిత అధికారులను ఆదేశించా రు.దరఖాస్తుదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలపై వివరాలు సేకరిం చారు.ఈ సందర్భంగా వివిధ రకాల ఆయా శాఖల అర్జీదారు ల దరఖాస్తులు రెవెన్యూ 15, వ్యవసాయ శాఖ 11,మిషన్ భ గీరథ 5, విద్యుత్ 5, పెన్షన్స్ 3, చొప్పున దరఖాస్తులు వచ్చిన ట్లు తెలిపారు. ఈ పైలెట్ ప్రజా వాణి లో ట్రైనీ కలెక్టర్ సలోని, సీఈవో జితేందర్ రెడ్డి,డిఆర్ డిఓ రవీందర్, సంబధిత అధి కారులు, అర్జీదారులు, తదిత రులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయ రికార్డులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.




**జన్నారం,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)చంద్రయ్య శుక్రవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. భూ భారతిలో పెండింగ్ లో ఉన్న భూముల వివరాలను తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ భూ భారతి లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్,ఆర్.ఐ లు భాను చందర్,గంగ రాజా తదితరులు పాల్గొన్నారు

## కడెం ప్రాజెక్టుకు వచ్చి చేరుతు న్న భారీగా వరదనీరు



**కడెం,సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా, ఎగువ ప్రాంతంలో గత ఐదు రోజులుగా కురుస్తు న్న భారీ వర్షాలకు కడెం ప్రాజె క్టుకు వరద ఉధృతి కొనసాగు తుందని సోమవారం ప్రాజెక్టు అధికారులు తెలిపారు. దీంతో అప్రమత్తమైన కడెం ప్రాజెక్టు అ ధికారులు ప్రాజెక్టు 5 వరద గే ట్లు ఎత్తి వేసి దిగువకు నీటిని వదులుతున్నారు.ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 13891 క్యూసె క్కుల వరదనీరు వచ్చి చేరడం తో ప్రాజెక్టు 5 వరద గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 31923 క్యూ సె క్కుల నీటిని దిగవ నున్న గోదా వరిలోకి అధికారులు వదులు తున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అదు గులు 4.699 టీఎంసీ లు కాగ ప్రస్తుత నీటి మట్టం 697.475 అడుగులు 4.069 టీఎంసీ ల తో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొన సాగుతుంది. ఇంకా మూ డు రోజులు భారీ వర్షాలు ఉ న్నందున కడెం ప్రాజెక్టు పరి వా హక ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, ప్రవాహక ప్రాం తాలకు ఎవరు కూడా వెళ్ల కూడదని అధికారులు సూచి స్తున్నారు.

## అధికారులు అప్రమత్తం

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం..?**

**హెచ్చరికలు జారీ చేసిన వా తావరణశాఖ**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** అధికారులు అప్రమత్తం అ య్యారు. రెవెన్యూ ఇతర శాఖ ల అధికారులను జిల్లా కలెక్టర్ లు, పోలీసు యంత్రాంగాన్ని జి ల్లా ఎస్పీ లు అప్రమత్తం చేశా రు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా మరో రెండు రోజులు భారీ వర్షాలు పడతాయని వాతా వరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ రోజు, రేపు రాష్ట్రం లోని పలు జిల్లాల్లో భారీ నుం చి అతి భారీ వర్షాలు కురిసే అ వకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎ ల్లో అలర్ట్ జారీ చేసింది వాతా వరణ శాఖ. ఉపరితల ఆవర్త నం, అల్పపీడన ప్రాంతం, రు తుపవన ద్రోణి ప్రభావంతో తె లంగాణ రాష్ట్రంలో వర్షాలు దంచికొడుతున్నాయి.

**ఆరెంజ్ అలర్ట్:**

శుక్రవారం (సెప్టెంబర్ 12) ఆది లాబాద్, కొమరం భీం ఆసిఫా బాద్, మహబూబాబాద్, భద్రా ద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూ ర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉన్నందున ఆరెంజ్ అల ర్ట్ ను వాతావరణ శాఖ జారీ చేసింది.

**ఎల్లో అలర్ట్:బి**

శుక్రవారం (సెప్టెంబర్ 12) నిర్మ ల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపా లపల్లి, మంచిర్యాల, కరీంనగ ర్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, నాగర్ కర్నూల్, ము లుగు, హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మిగతా అన్ని జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చె ప్పింది. సెప్టెంబర్ 13న (నేడు) నిర్మల్, నిజామాబాద్, కామారె డ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెం జ్ అలర్ట్ వాతావరణ శాఖ జారీ చేసింది. దీంతో ఉన్నత అధికారులు ప్రజలను అప్రమ త్తం చేశారు. ప్రభుత్వ అధికా రులకు ముందస్తు సెలవులు రద్దు చేశారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ప్రాజె క్టులన్నీ లక్ష్యానికి మించి పొర్లి పొరుతున్నాయి. ఎప్పటికప్పు డు ప్రాజెక్టు నిటి మట్టాలను ప రిశీలిస్తూ దిగువ ప్రాంతాల కు గేట్లు ఎత్తివేసి నీటిని వదిలు తున్నారు. పరివాహక ప్రాంత ప్రజల ను అప్రమత్తం చేస్తు న్నారు. లోతట్టు ప్రాంతాల ప్ర జలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్ర భుత్వ అభివృద్ధి పనులను వే గ వంతంగా, త్వరితగతిన పూ ర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా ఆదేశించారు. శుక్రవా రం జిల్లా క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మహిళా శిశు సంక్షేమశాఖ అ ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన వివిధ అభివృ ద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ స మావేశంలో నూతన అంగన్ వాడీ భవనాలు (ఎన్ ఆర్ ఈ జి ఎస్, పిఎం జన్మాన్ పథకాల కింద), కొత్త గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ శానిట రీ కాంప్లెక్స్‌లు, పాఠశాలల మ రుగుదొడ్లు, ప్లాస్టిక్ వ్యర్థాల ని ర్వాహణ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్‌లు, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక స దుపాయాలు అంశాలపై సంక్షి ప్తంగా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పిఎం జన్మన్. 25, చిల్డ్రన్ హోమ్, ఈజీఎస్ 51 కొత్త అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలలో టెండర్ ప్రక్రియ, కొన్ని నిర్మాణ పనులు ప్రారం భించడం జరిగిందనీ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలి క సదుపాయాల ప్రాముఖ్యత ను కలెక్టర్ ప్రత్యేకంగా హైలైట్ చేస్తూ, అంగన్‌వాడీ భవనాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, వి ద్యుత్ వంటి అవసరమైన సౌక ర్యాలు తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ఈ సం దర్భంగా అంగన్వాడి కేంద్రాల లో నిర్మిస్తున్న టాయిలెట్స్ ని ర్మాణ పనులు ఆన్ని అంగన్వా డి కేంద్రాలలో పూర్తయిన వివ రాలు, ఇంకా పెండింగ్ లో ఉ న్నవివరాలను తెలుసుకొని నిర్మాణ పనులు వేగవంతం చే యాలని ఆదేశించారు. టాయి లెట్స్ చిన్నారులకు అందుబా టులో ఉండే విధంగా నిర్మించా లని, టెండర్లు కానీ పనులకు టెండర్ల ప్రక్రియకు చర్యలు గై కోణాలని తెలిపారు అలాగే, కొత్తగా ఏర్పాటు చేయబోయే పిల్లల సంరక్షణ సంస్థలు పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూ రుకు ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపాలని ఆన్నారు. ఈ సమావేశంలో డిఆర్ డిఓ రవీందర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి మిల్కా, ఈఈపిఆర్ శివరాం, పీడీఓలు, ఇంజినీరింగ్ విభాగా ల అధికారులు, ఇతర సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠ శాల ల్లో మౌలిక వసతులు ఏ ర్పాటు చేయాలి




జిల్లా వ్యాప్తంగా శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలను నిర్మించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్

జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, శిధిలావస్థకు వ చ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూత న భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గేడం కేశవ్ కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పి లుపులో భాగంగా శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి వివి ధ సమస్యలుతో కూడిన విన తిపత్రం అందచేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అ న్ని ప్రభుత్వ పాఠశాలలు అర కోర వసతులతో నడుస్తు న్నా యని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదు వుకునే విద్యార్థులకు నాణ్యమై న విద్యను అందిస్తామని ప్రభు త్వాలు ప్రగడ్బాలు పలుకు తు నప్పటికీ వానకు వలవల, ఎం డకు విల విలలాడుతూ చదు వులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగా నికి, భవనాలను, పాఠశాల వా తావరణాన్ని పట్టించుకోకుండా విద్యకు మెరుగయ్యే ఏ వసతు ల్ని అందించే దాంట్లో కూడా జి ల్లా విద్యాశాఖ అధికారులు చొరవ చూపటం లేదని అన్నా రు. ఆదిలాబాద్ జిల్లా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠ శాలలను సందర్శించి ఒక నిర్ది ష్టమైన నివేదికను అందించాల ని ఎంఈఓలు, డిఈఓ ప్రభు త్వ విద్యారంగాని బలోపితం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ నాయకులు దిలీప్, ఆనంద్, మాణిక్, ప్రవీణ్, తది తరులు పాల్గొన్నారు.

## పెను ప్రమాదం తప్పింది

ఇప్పటికైనా మేలు కొండి

వర్షానికి కూలిన కలేక్టర్ భవ నం ను సందర్శించిన సిపిఐ




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** గత కొన్ని రోజులుగా జిల్లాలో కురుస్తుంది వర్షాలకు జిల్లా అ తులా కుతలం అవుతునే ఉం ది. ఇందులో భాగ ంగా గురువారం కురిసిన భారీ వర్షం వల్ల ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ఉన్న పురాతన జిల్లా కలెక్ట ర్ భవనంలోని ఏ సెక్షన్ గది పూర్తిగా కుప్ప కూలిపోయింది. దీంతో శుక్రవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. విలాస్, ఏఐటీయూసీ ఆదిలాబాద్ జి ల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేం దర్ లు శుక్రవారం రాత్రి జిల్లా క లెక్టర్ కార్యాలయం పై కప్పు కూలిపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం సందర్శించారు. ఈ సంద ర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. విలాస్ మాట్లాడుతూ తనకు తెలిసి దాదాపుగా 70, 80, సంవత్స రాల ముందు జిల్లా కలెక్టర్ కా ర్యాలయం నిర్మాణం జరిగింద న్నారు. ఈ కలెక్టర్ కార్యాల యం శుక్రవారం రాత్రి పై కప్పు కూలి పోవడం జరిగిందన్నారు ఆ సమయం లో కలెక్టర్ కార్యా లయంలో పని చేసే సిబ్బంది లే కపోవడం తో బాగైందన్నారు. లేకుంటే ప్రాణ నష్టం జరిగేద న్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి ప్రస్తు తం నిర్మాణం లో ఉన్న కొత్త క లెక్టర్ కార్యాలయంకు యుద్ధ ప్రతిపాధికానా బడ్జెట్ ను విడు దల చేసి కొత్త కలెక్టర్ కార్యాల యం ను ప్రజల సేవలకు అం దుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కు తెలియ చేశారు. లేని పక్షం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపి విజయ ఢంకా

అభినందన సభలో పాల్గొన్న ఎంపీ జీ నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ప్ర తి ఎన్నికల్లో భారతీయ జన తాపార్టీ విజయ ఢంకా మోగి స్తుందని అదిలాబాద్ పార్లమెం ట్ సభ్యులు గోడం నగేష్ స్ప ష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపా ధ్యక్షులుగా ఎన్నికైన మంచిర్యా ల జిల్లాకు చెందిన యువ నా యకుడు ఎర్రబెల్లి రఘునాథ్ అభినందన సభ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంక ర్, సిర్పూర్ కాగజ్ నగర్ శాసన సభ్యులు హరీష్ బాబు లతో కలిసి పాల్గొన్నారు. పట్టణంలో బైక్ ర్యాలీలో పాల్గొని మహనీ యుల విగ్రహాలకు పూలమా లలు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకుడు ఎర్రబెల్లి రఘునాథ్ కి మంచి భవిష్యత్తు ఉందని, పార్టీలో నిబద్ధతతో ప నిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ గు ర్తిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధి స్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఆరెల్లి మ ల్లేష్ మాదిగ

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** ఎట్టకేలకు మాదిగ ఉపకులా లకు జిల్లా అధికారులు గుర్తిం పునిచ్చారు. గతంలో జిల్లా ఎ స్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మా నిట రింగ్ కమిటీ లో ఎస్సీ లో ని మాదిగలకు అవకాశం క ల్పించలేదు. దీంతో మాదిగ ఉప కులాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మానిటరింగ్ కమిటీలో ఎస్సీ లో పూర్తిగా వెనుకబడి ఉన్న మాదిగలకు అవకాశం ఇవ్వాలని పలు మా ర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా అధికారులకు వినతి ప త్రం అందజేశారు. ఆందోళన లు చేపట్టారు. దీంతో అధికారు లు స్పందించి జిల్లా మానిట రింగ్ కమిటీ లో మాదిగలకు అవకాశం కల్పించారు. అదిలా బాద్ జిల్లా.బజార్ హత్నూర్ మండలం.వర్త మన్నూర్ గ్రా మానికి చెందిన ఆరెల్లి మల్లేష్ మాదిగ ని, జిల్లా కలెక్టర్ మెం బర్ గా నియమించారు. ఆ ఉ త్తర్వుల పత్రం గురువారం రా త్రి కలెక్టర్ సమావేశ మందిరం లో ఎక్సైజ్, పర్యటక శాఖ రా ష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, శాసన సభ్యులు పాయ ల్ శంకర్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజరెడ్డి, జిల్లా అడిషనల్ కలె క్టర్ శ్యామల దేవి, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నియా మక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తు తం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షులుగా, న్యాయవాదిగా కొన సాగుతూనే



గత 20 సం లుగా వివిధ స్వచ్ఛంద సంస్థలలో సలహాదారులుగా, సమన్వయకర్తగా సామాజిక రుగ్మతలను, వివక్షను రూపు మాపేందుకు చైతన్యం కలిగిం చేందుకు తన వంతు కృషి చే స్తున్న దానిని గుర్తించి ఈ గురు త్వారమైన బాధ్యతను కలెక్టర్ నాపై ఉంచినందుకు గాను రా జ్యాంగంలో పౌరులకు పొందు పరిచిన హక్కులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పై నిర్వీర్యం కాకుండా దళిత, గిరిజన వ ర్గాలకు చైతన్యం కలిగిస్తూ వా రి పక్షాన బలమైన గొంతును వినిపిస్తానని తెలియజేస్తు న్నాను.

# ఇచ్చోడ ప్రభుత్వ కళాశాల లో ఘణంగా ప్రెషర్స్ డే

**ఇచ్చోడ, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనం గా నిర్వహించారు. జ్యోతి ప్ర జ్వలన తో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశా ల ప్రిన్సిపాల్ డా. ఆచి శ్రీనివా స్ మాట్లాడుతూ ఫైనల్, ద్వితీ య సంవత్సరం విద్యార్థులు కలిసి ఈ వేడుకలను నిర్వ హించడం అభినందనీయమ ని, ఇటువంటి కార్యక్రమాలు కొత్త విద్యార్థుల్లో ఆశను, ఉ త్సాహాన్ని నింపుతాయని పే ర్కొన్నారు. ఈ సంవత్సరం కళాశాలలో 170 మంది వి ద్యార్థులు కొత్తగా చేరడం సం తోషకరమని, ఈ విజయవం తమైన కార్యక్రమం నిర్వహణ లో అధ్యాపకుల తోడ్పాటు, స మన్వయకర్త సరితా రాణి కృ షి, అలాగే గ్రామ పెద్దల పాత్ర ఎంతో ఉందని ఆయన అభి నందించారు. కళాశాల భవంతి నిర్మాణానికి గ్రామస్తులు సమి ష్టిగా కృషి చేయాలని కోరారు. ట్రైబల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కిషన్ చౌహాన్ మాట్లాడుతూ విద్యార్థుల భవి ష్యత్తును మార్చగల మహత్తర శక్తి చదువులోనే ఉందని, అం దువల్ల పట్టుదలతో చదవాలని సూచించారు.ప్రధాన కార్యదర్శి రేగుంట సురేష్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అన్ని వి ధాల సహకరిస్తామని




హామీ ఇ చ్చారు. అనంతరం అతిథుల ను శాలువాలతో సత్కరించా రు.పాటలలో చక్కటి ప్రదర్శన కనబర్చిన ప్రశాంత్, ఉపన్యా సం ,చిత్ర లేఖనంలో ప్రతిభ చూపిన కిషన్, సాయి, పావని లకు బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో పిల్లి నరేష్, సమన్పల్లి సుదర్శన్, త దితర వైస్ ప్రిన్సిపాల్, డా.సర స్వతి, డా.మధు డా అనిత, డా మురళి, డా.తిరుపతి, ద యాకర్, విజయకుమార్ ప్ర భాత్ కుమార్ సుభాష్, బాల కృష్ణ, విజయలక్ష్మి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.


# విజయదశమి రామ్ లీలా మహోత్సవ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించాలి

హిందూ ఉత్సవ సమితి నాయకులు

**మంచిర్యాల 12,సెప్టెంబర్** (ప్రజాజ్యోతి ): రాబోయే విజయదశమి పురస్కరించుకొని నస్పూర్ పట్టణంలో రామ్ లీలా మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున హిందూ ఉత్సవ సమితి నిర్వహించే ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందియాలని శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ ను శు క్రవారం కలసి కోరినట్లు మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చుంచు రాజు కిరణ్, ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి రవీందర్, నస్పూర్ పట్టణ అధ్యక్షులుఎర్ర తిరుపతి, సదరపు శ్రీనివాస్, పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి



**దండేపల్లి,సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి:**ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తోందని ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా కృషి చేయాలని వరంగల్ ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు ఆయన శుక్రవారం దండేపల్లి ఉన్నత పాఠశాల నిర్వహిస్తున్న జన్నారం, దండేపల్లి,లక్షెట్టిపేట మండలాల భౌతిక రసాయన శాస్త్ర స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవడం రాయడం వచ్చేలా చేస్తేనే జాతికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రస్తుతం డిజిటల్ వ్యవస్థ పెరిగిపోతున్నందున ఉపాధ్యాయులు ఆ దిశగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. స్థానిక కాంప్లెక్స్ ప్రథమ ఉపాధ్యాయుడు రాజేశ్వరరావు, ఆర్పీలు అప్పల మనోహర్, వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ విడుదల



**తాండూర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** తాండూర్ మండల్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19,20,21, తేదీలలో హైదరాబాదులో ఓం కన్వెన్షన్ హాల్లో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అప్పసు రామన్న ప్రధాన కార్యదర్శి పోతన వేణి తిరుపతి కోశాధికారి ముఖ్యర శ్రీనివాస్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు ఆకుల వేణు తాండూర్ మండల్ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ సబ్బని సమ్మన్న మరియు తాండూర్ మండల్ అధ్యక్షులు మేడిపల్లి చంద్రశేఖర్ మరియు ప్రధాన కార్యదర్శి శోభన్ కోశాధికారి రామటంకి రమేష్ గారు మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి మరియు సురేష్ మోయిన్ బై వెంకటేష్ షారుక్ సుధాకర్ రంజిత్ దుర్గా ప్రసాద్ బాలు గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా తాండూర్ మండల్ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడిపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ తాండూర్ మండల్ లోని ఫోటో వీడియో గ్రాఫర్స్ అందరూ ఈనెల 19, 20,21, తేదీన హైదరాబాదులో నిర్వహించే ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి అందరూ ఫోటో వీడియో గ్రాఫర్స్ హాజరై ఆ ఎక్స్పోలో ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన విషయాలు తెలుసుకోవడంతోపాటు నూతన ఫోటో వీడియో కెమెరాల గురించిన విషయాలు మరియు నూతన ఏఐ టెక్నాలజీకి సంబంధించిన విషయాలు ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్స్ నేర్చుకొని ఈ వృత్తిలో ముందుకు వెళ్లాలని తెలియజేశారు

# పరాయి పార్టీ జెండాలను పక్కకు పెడదాం..బీసీ జెండాను ఎగరేద్దాం..

తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ

సెప్టెంబర్ 17న బీసీల పార్టీని ప్రకటించనున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మంచిర్యాల, 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): పరాయి పార్టీ జెండాలను పక్కకు పెడదాం, బీసీ జెండాను ఎగరేద్దాం అని తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ పిలుపు నిచ్చారు . సెతం నెల 17న బీసీల పార్టీని తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ప్రకటించనున్నట్లు తెలిపారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ మంచిర్యాల ఇంచార్జి మహేష్ వర్మ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తీన్మార్ మల్లన్న ఆశయ సాధనకై పనిచేసేందుకు, రానున్న రోజుల్లో మన పార్టీ జెండాను ఎత్తుకునేందుకు శుక్రవారం ముందుకు రాగా వారికి మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ తీన్మార్ మల్లన్న తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ కండువాను కప్పి ఆహ్వానించారు . ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ, ఇప్పటికే ప్రజలు చైతన్యం అయ్యారని రానున్న బీసీ పార్టీలో పనిచేసేందుకు వివిధ పార్టీల కీలక నాయకులు సిద్ధంగా ఉన్నారని , ఈ నెల 17 వ తేదీన తీన్మార్ మల్లన్న సారధ్యంలో ప్రకటించనున్న బీసీ ల పార్టీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు . మన రాజకీయ వాటా, హక్కులను, విద్యా, వైద్యం, సత్వర న్యాయం ప్రజలకు అందేవిధంగా పని చేసేందుకు బీసీ పార్టీ జెండాను ఎత్తుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని , తెలంగాణ చరిత్రలో బీసీల విముక్తి దినంగా



మారనున్న సెప్టెంబర్ 17 వ తేదీ అని అన్నారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీసీ పార్టీ పోటీ చేయబోతుందని, అగ్రవర్ణాల నాయకులకు ప్రజలు తమ ఓటుతోనే బుద్ధి చెబుతారని, ఇప్పటికైనా అగ్రవర్ణాల నాయకులకు ఊడిగం చేస్తున్న బీసీలు సోయికి రావాలని, మన సొంత పార్టీ జెండాను పట్టుకోవాలని పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికార సాధనలో పార్టీలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని, వచ్చేది బీసీల రాజ్యమే ని అన్నారు . ఈ నెల 17 వ తేదీన తీన్మార్ మల్లన్న సారధ్యంలో బీసీ ల పార్టీ ప్రకటిస్తున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా నుంఛి ప్రతి ఒక్కరు బీసీ పార్టీ ప్రారంభోత్సవానికి స్వచ్ఛందంగా కదిలి రావాలని , మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న మూడు నియోజకవర్గాల్లోని బీసీల, బహుజనుల ఐక్యతను చాటే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల పార్టీ సత్తా చాటుతామని మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ వ్యాఖ్యానించారు. తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ నాయకులు, జిల్లా మహిళా నాయకురాలు పుట్ట లావణ్య, చిరంజీవి, తిరుపతి, ఠాకూర్ సుశీల్ కుమార్, సంగీత లు మల్లన్నకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దాస్యపు దీపక్ కుమార్, పడాల శివతేజ లు పాల్గొన్నారు.

## యాజమాన్యం మొండివైఖరి , కాలయాపన వలన నేటి స్ట్రక్చర్ సమావేశం బహిష్కరణ

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ. అధ్యక్షులు వి. సీతారామయ్య

మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): యాజమాన్యం మొండివైఖరి , కాలయాపన వలన నేడు జరగాలిసిన స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించినట్లు సింగరేణి లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ. అధ్యక్షులు వి. సీతారామయ్య తెలిపారు . సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలపై శుక్రవారం నాయకులు మాట్లడారు .గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా )తో ,ఒకసారి సింగరేణి సిఎండి తో సమావేశం జరిగిన ఒప్పుకున్న అంశాలకు సర్కులర్స్ ఇవ్వకుండా కాలయాపన చేయడంతో ఈనాటి స్ట్రక్చర్ సమావేశంలో పాల్గొనకుండా బహిష్కరించి నట్లు తెలిపారు. స్వంత ఇంటి పథకంపై కమిటీ వేసిన కోడా ఇంతవరకు ఒక సమావేశం జరుగ లేదని, దీనిపై 2009 వ సంవత్సరంలో స్వంత యింటి పథకంపై సర్కు లర్ ఇచ్చిన అనాడు కార్మికులు ఇష్టం పడలేదని, దాన్నే అమలు చేయమంటే కాలయాపన చేయడం వలన కార్మికవర్గం నష్టపోతున్నరన్నారు మెడికల్ బోర్డు విషయంలో 10 సంవత్సరాల నుంచి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పని, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలన్నారు . ఇక సింగరేణి వచ్చిన వాస్తవ లాబాలు ప్రకటించి అందులో 35 శాతం వాటా ప్రకటించాలని, ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలని అంటే సింగరేణి లో లాభల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేమని అంటున్నారని, ఇది కరెక్ట్ కాదన్నారు . ఎన్నడూ లేనివిదంగా ట్రాన్స్ఫర్ పాలసీ ని తెచ్చారని, కార్మిలను ఇబ్బంది పెట్టె కార్యక్రమము ఇదని, దీన్ని మార్చమంటే దీనిపై ఇలాంటి నిర్ణయం తీసుకోవడం లేదన్నారు .ఈ పి ఆపరేటర్ల విషయంలో డి నుంచి సి ,సి నుంచి బి ప్రొమోషన్ గ్రేడ్లు ఆపరేటర్లకు ఒప్పుకున్నా ఇంతవరకు సర్కులర్ ఇవ్వలేదని, కాలయాపన చేస్తున్నారని, డిస్మిస్




కార్మికులకు మరొకసారి అవకాశం ఇవ్వాలని కోరగా నాన్చివేసే ధోరణి కొనసాగిస్తు న్నారని, దాన్ని పరిష్కరించాలని, అన్ని క్యాడర్ స్కీంలను పరిష్కరిం చాలని డిమాండ్ చేయగా దానిపైకూడా కాలయాపన చేస్తున్నారని, మారుపేర్ల విషయం పైన యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించి అడ్వకేట్ జనరల్ నుంఛి అభిప్రాయం రావాలని కాలయాపన చేస్తున్నారని, 2018 నుంచి పెండింగ్లో ఉన్న, తిరస్కరించిన డిపెండెంట్ ఎంప్లాయి మెంట్ 2024 సర్క్యులర్ ప్రకారం అందరికి ఇవ్వాలన్నారు .కాంట్రాక్టు వర్కర్స్ హై పవర్ వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేయాలనీ కోరగా నాన్చి వేసే ధోరణి చేస్తున్నారని, అర్హత కల్గిన ఓవర్మెన్ లకు ప్రమోషన్ ఇవ్వాలంటే ఖాళీ లు లేవని తాత్సరం చేయడం వలన వాళ్ళ సీనియారిటీ దెబ్బ తింటున్నదన్నారు . మైనింగ్ ,ట్రేడ్స్మెన్ ల కు సూటబుల్ జాబ్ విషయంలో యాజమాన్యం ఒప్పుకొని చాలా కాలం అయిందని, దీనిపై యాజమాన్యం వైఖరి పట్ల తీవ్రంగా వ్యతిరేకస్తున్నామన్నారు .క్లరికల్ ఖాళీలు పూర్తిచేయడంలో పూర్తిగా వైఫల్యమని, రెండు సంవత్సరాల అయిన ఇంతవరకు పరీక్ష పెట్టక పోవడంవలన కొంతమంది కోర్ట్ కు వెళ్లడం జరిగిందన్నారు . చా లా అంశాల్లో యాజమాన్యానికి నాయాపైసా నష్టం లేకున్నా వాటి పై నిర్ణయం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని, కార్మికుల సమస్యల దృష్టిలో పెట్టుకొని నేడు జరుగల్సిన స్ట్రక్చర్ మీటింగ్ ను బహిష్కరించడం జరిగిందన్నారు .ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ. అధ్యక్షులు వి. సీతారామయ్య తో పాటు ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అధనపు జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య, డిప్యూటీ జెనెరల్ సెక్రటరీ లు కే . సారయ్య, వై వి రావు, కే వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, మద్దె ఎల్లయ్య, సెంట్రల్ సెక్రటరీ లు వంగ వెంకటి ఎం రమేష్ లు పాల్గొన్నారు .

## మంచిర్యాల గురుకుల మహిళా కళాశాలలో డిగ్రీలో స్పాట్ అడ్మిషన్స్..

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ పాండురంగ శర్మ

మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల పట్టణం కాలేజ్ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీలోని అన్ని గ్రూపులలో సీట్లు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ పాండురంగ శర్మ శు క్రవారం తెలిపారు. ఆసక్తిగల అర్హులైన ఎస్సీ మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తో కళాశాలలో ఈనెల 15 16 తేదీలలో నేరుగా కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చని ఆయన వివరించారు. ఫస్ట్ కం ఫస్ట్ సరువు విధానంలో సీట్లు నింపడం జరుగుతుందని కళాశాలలో అందుబాటులో ఉన్న గ్రూపుల వివరాలు ఆయన వివరించారు.. బి ఏ ( హెచ్ ఏ పి), బీకాం (బిఎ ), బీకాం( సి ఏ), బీఎస్సీ -బి జెడ్ సి, బీఎస్సీ- డాటా సైన్స్, బీఎస్సీ( ఎంపీసీ), బీఎస్సీ (ఎం జెడ్ సి ) లలో సీటు నింపబడతాయని వివరించారు.

## దేవాపూర్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ కి ఘన సన్మానం



కాసిపేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) కాసిపేట మండలంలోని దేవాపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ గా ఇటీవల బదిలీపై వచ్చిన చాహకటి యాదవ్ రావు ను శుక్రవారం ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆదివాసిలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతంలో జన్మించి ఉన్నత చదువులు చదువుకొని బ్యాంక్ మేనేజర్ గా ఎదగడం ఆదివాసి సమాజానికి గౌరవం అని చదువు జీవితాన్ని మారుస్తుంది అనడానికి ఇదే నిదర్శనం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కొమ్ముల బాపు,ఆదివాసి నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రామీణ వైద్యులు మడవి రామారావు కుర్సింగా మహేశ్వర్ వెడ్మా బాపురావు, ఆదివాసి సంఘం సీనియర్ నాయకులు కుర్సెంగ హనుమంతు, సిపిఐ నాయకులు కర్సెంగ తిరుపతి తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి పెద్దల వెంకటేష్, తొడసం ఓం ప్రకాష్ కుమురం రాజ్యలక్ష్మి మడవి వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు

## చేయుత స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో అక్షిత కు ఆర్థిక సాయం అందజేత



కాసిపేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో కుక్కల దాడి బాధితురాలు చొప్పరి అక్షిత కు కాసిపేట 1 గని (సర్వే డిపార్ట్మెంట్) చేయుత స్వచ్ఛంద సంస్థ వారిచే ఆర్థిక సహాయం 5000 రూపాయల ను ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ సంస్థ అధ్యక్షులు ఆడెపు రవీందర్ ప్రధాన కార్యదర్శి అంకం రాయమల్లు చేతుల మీదుగా చిన్నారికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం అని ప్రభుత్వం వీధి కుక్కల నివారణ బాధ్యత తీసుకొని ప్రజలను చిన్నారులను రక్షించాలని ప్రభుత్వం వీధి కుక్కలపై చర్యలు మొదలు పెట్టాలని అని అన్నారు నిరుపేదైన చొప్పరి రాజయ్య లక్ష్మీ లకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ మేకల ఆంజనేయులు దాగం ఆనంద్ బండి గణేష్, బిజ్జూరు కిషన్ పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన రఘునాథ్ ఎరవెల్లి కి మంచిర్యాల లో ఘన స్వగతం

బారీ గా ర్యాలీ ని నిర్వహించిన నాయకులు ,కార్యకర్తలు

గజమాలతో స్వాగతం

**మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత చేపట్టిన మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి మొదటి సారిగా మంచిర్యాల జిల్లాకి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం మంచిర్యాల లో ఘనంగా స్వాగతం పలికారు . బారీగా ర్యాలీని నిర్వహించిన నాయకులు ,కార్యకర్తలు గజమాలతో స్వాగతం ఆయనను గౌరవించారు .బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన మొదటగా రఘునాథ్ కు జైపూర్ మండలం ఇందారం గోదావరి వంతెన వద్ద బీజేపీ శ్రేణులతో ఘన స్వాగతం పలికారు .అనంతరం శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద బి.ఎం.ఎస్ నాయకులతో కలిసి సింగరేణి కార్మికుని విగ్రహానికి పూలమాల వేశారు .శ్రీరాంపూర్ నుంచి సీసీసీ కార్నర్ వరకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు . ఇక్కడ ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ద్వారా రఘునాథ్ మంచిర్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలో వద్ద ఉన్న హనుమాన్ విగ్రహం వద్ద మొదటగా పూజలు చేసిన అనంతరం



ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ , ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత ల తో కలిసి రఘునాథ్ ఐబి చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలకు రఘునాథ్ కు బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ గజ పూలమాల తో స్వాగతం పలికారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో రఘునాథ్ వెరబెల్లి కి ఏర్పాటు చేసిన అభినందన సభ వద్దకు తీసుకెళ్ళారు .

## కార్యకర్తల కృషి వల్లనే నాకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీకి కంచుకోటగా మారింది

కార్యకర్తల పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

మంచిర్యాల ప్రాంతం అవినీతికి అడ్డగా మారింది

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** బీజేపీ కార్యకర్తల కృషి వల్లనే నాకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి వచ్చిందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో మూడు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీకి కంచుకోటగా మారిందని, త్వరలో జరిగే స్థానిక స్థంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు .బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత చేపట్టిన తర్వాత మొదటి సారి మంచిర్యాల జిల్లా కు వచ్చిన సందర్భంగా శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో తనకు ఏర్పాటు చేసిన అభినందన సభ లో రఘునాథ్ వెరబెల్లి మాట్లాడారు . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను కషాయమయం చేసేందుకు కృషి చేస్తాని అలాగే కార్యకర్తల పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదన్నారు . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క ప్రభుత్వ ఇంజనీరింగ్ లేదని, దానిని సాధించేందుకు పోరాటం చేస్తానని, 250 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు ఐటీ పార్క్ పేరుతో కొత్త స్కీమ్ తీసుకువచ్చారన్నారు . మంచిర్యాల ప్రాంతం అవినీతికి అడ్డగా మారిందన్నారు . త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో అన్ని స్థానాల్లో బీజేపీ విజయం ఖాయమని అన్నారు . బీజేపీ పోరాట ఫలితమే మంచిర్యాలలో వందే భారత రైలుకు హాల్టింగ్ అని, నేనే రైలు హాల్టింగ్ చేయించానని స్థానిక ఎంపీ చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు . ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, బీజేపీ కార్యకర్తల కృషి వల్లనే రాష్ట్రంలో ఎనిమిది ఎమ్మెల్యేలు ,ఎనిమిది ఎంపీ స్థానాల్లో బీజేపీ గెలుపు సాధ్యమైందని అన్నారు . పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తుందన్నారు . కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాష్ట్రం ప్రజలను మోసం చేసిందని, కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతున్న దని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు .ఈ అభినందన సభలో పాల్గొన్న ఎంపీ గోడెం




నగేష్ మాటాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండఛి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా రఘునాథ్ ను నియమించడం చాలా అభినందనియమని అన్నారు రాబోయే ఎన్నికల్లో మంచిర్యాల నియోజక వర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని, భారత దేశానికి బిజెపి పార్టీ ఒక రక్షణ కవచంగా ఉందని, బీజేపీ ప్రభుత్వం మన శత్రు దేశం అయిన పాకిస్తాన్ ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టిందన్నారు . ప్రజల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ స్లాబ్ నీ తగ్గించి ముందుకు వెళ్తుందని, దేశంలో అలజడులు సృష్టించేందుకు కొన్ని శక్తులు పని చేస్తున్నాయని, దానిని అరికట్టేందుకు బిజెపి తీవ్రంగా కృషి చేస్తుందన్నారు . పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు . ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే యూరియా కొరత అని, దళారులతో బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు యూరియా విక్రయించి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటున్నదని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నదన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత , గోమాసే శ్రీనివాస్ గోనె శ్యామ్ సుందర్ రావు, కొయ్యల ఎమాజీ, ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ధోనీ శ్రీశైలం, పెద్దపల్లి పురుషోత్తం, మున్నా రాజా సిసోడియా, గాజుల ముఖేష్ గౌడ్, జోగుల శ్రీదేవి, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు, కోడి రమేష్, పట్టి వెంకట కృష్ణ, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణ మూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, అందుగుల శ్రీనివాస్, పులగం తిరుపతి, వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, ఉదయ శ్రీ, మంత్రి సురేఖ, మండల అధ్యక్షులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఉరి వేసుకొని మృతి.



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన రెఖేంధర్ రవి (45) అనే లారీ డ్రైవర్ ఈనెల 9వ తేదీన ఇంట్లో ఉరి వేసుకొగ బుధవారం రాత్రి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పోందుతూ మృతి చెందాడని శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత ఆరు సంవత్సరాల క్రితం ఒక లారీ ఫైనాన్స్ లో కొన్నాడు. ఇతనితో పాటు మృతుని బంధువైన వావిలాల జీవన్ అనే అతను కూడా ఒక లారీ కొనడం జరిగిందన్నారు. మృతుడు తన లారీ ఫైనాన్స్ మొత్తం కట్టి ఇటీవల డబ్బులు అవసరం ఉండి వేరే వాళ్లకు అమ్ముకున్నాడు. జీవన్ కొడుకు వావిలాల రాజు తను తీసుకున్న ఫైనాన్స్ సరిగా కట్టడం లేదు. అందుకు ఫైనాన్స్ వాళ్ళు మృతుడు రవికి తన లారీ క్లియరెన్స్ ఇవ్వమంటే రాజు బండికి జమానాథ్ ఉన్నావు అట్టి డబ్బులు కట్టిస్తే క్లియరెన్స్ ఇస్తామని ఫైనాన్స్ వాళ్ళు చెప్పడంతో మృతుడు రవి రాజును డబ్బులు కట్టాలని ఇంటికి వెళ్లి అడిగితే రాజు కోపంతో మృతుని డబ్బులు కట్టను ఎం చేసుకుంటావో చేసుకో చస్తే చావు అని చెప్పడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతుని కొడుకు రెఖేంధర్ రాజశేఖర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు తెస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రతీ ఒక్కరికి తక్షణమే వైద్యం అందించాలి.

ఎడీ ఏం హెచ్ ఓ అనిత



**లక్షెట్టిపేట, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి):** ఆసుపత్రికి వచ్చిన ప్రతీ ఒక్కరికి తక్షణమే వైద్యం అందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్ అనిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని సామాజిక ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీ ఏం హెచ్ ఓ డాక్టర్ అనిత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓ పీ కోసం వచ్చే అందరి వివరములను నమోదు చేసి పరీక్షలు చేయాలన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందించిన వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. అదే విధంగా 17 నుంచి ప్రారంభమయ్యే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమైన స్వస్థనారీ లో అందించే సేవల పైన ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా అందించే సూచనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జ్వరాలు ఇతర సమస్యలతో వచ్చే వారికి అన్ని పరీక్షలు చేసి నమోదు చేసుకోవాలన్నారు. సరియైన వైద్యం అందించాలని, ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. వైద్య సేవలు, ల్యాబ్ ను, ఓ పీ రిజిస్టర్ లను, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను 72 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సేవలు అందించే అన్నింటిని పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వెంకటేశ్వర్లు,ఆర్ ఎస్ పద్మ, డిపిహెచ్ఎన్ ఆర్ఎస్, హెడ్ నర్సులు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జాష్నే ఈద్ మిలాద్ఉన్ నబీ పండగను పురస్కరించుకొని ముస్లిం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో


ముఖ్యఅతిథిగా పాల్గొ న్న జామే మస్జిద్ ఇమా మ్ సయ్యద్ మోహిద్ అహ్మద్ సాబ్రి




**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి కబీర్ అహ్మద్:** బి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో ఘనంగా జోష్నే ఈద్ మిలాద్ నబీ పండగ ను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మిలాద్ ఉన్ పండగను పురస్కరించుకొని అట్టి సందర్భంలో శుక్రవారం జుమ్మా ప్రత్య క్యా ప్రార్థనల అనంతరం ముస్లిం యువకులు జామే మస్జిద్ ప్రాంతంలో ఐక్య మత్యంతో సమూహంగా ఏర్పడి నారే తక్బీర్,అల్లా హు అక్బర్, నారే రిసాలత్ యా రసూల్ అల్లా నినాదా లు చేస్తూ మొహమ్మద్ ప్రవక్త హజరత్ మొహమ్మ ద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లం, సిరతున్ నబి (జీవిత చరిత్రను) నామస్మరణను జపిస్తూ డో డౌనాల్ ఏరియా మెయిన్ రోడ్ నుండి పెట్ మహిళా, బస్టాండ్ మీదుగా ఓల్డ్ ఈద్గా వరకు భక్తిశ్రద్ధలతో శాంతి ర్యాలీ(జులుస్) నిర్వహించారు, అనంతరం ప్రార్ధన చేస్తూ జులూస్ ముగించుకొని పాత ఈద్గా లో మొహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లం లంగర్(అన్నదాన) కార్యక్ర మాలు చేపట్టారు.సీఐ సం తోష్ కుమార్,ఆదేశాల మేరకు సీఐ సంతోష్ కుమార్ తో పాటు,ఎస్ఐ కమలాకర్ సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇమామ్ సయ్యద్ మోహిద్ అహ్మద్ ఫ్యాబ్రి,ముస్లిం మత పెద్ద లు,యువకులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పుట్టినరోజున బొగ్గు కార్మికులకు ఈ బహుమతి

నేటి నుంఛి , కోవిడ్ సమయంలో వర్తించే ఎక్స్-గ్రేషియా మొత్తాన్ని 25 లక్షలకు పెంపు

కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి



**మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 17న బొగ్గు కార్మికులకు బహుమతి అందనుంది. నేటి నుంఛి , కోవిడ్ సమయంలో వర్తించే ఎక్స్-గ్రేషియా మొత్తాన్ని 25 లక్షలకు పెంచనున్నారు.శుక్రవారం రాంచీలో జరిగిన సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రి జి కిషన్ రెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. గని ప్రమాదం జరిగితే సిఐఎల్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని బొగ్గు మంత్రి తెలిపారు. ప్రస్తుతం 15 లక్షలు చెల్లిస్తున్నారని, పెరిగిన ఎక్స్-గ్రేషియా మొత్తం ఈ నెల 17 నుంఛి చెల్లుబాటు అవుతుందన్నారు. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆ రోజు నుంచి కోల్ ఇండియా ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు ప్రమాద బీమా అందుబాటులోకి వస్తుందని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఊదా 40 లక్షల అదనపు ప్రమాద బీమా అందించబడుతుందన్నారు . ప్రస్తుతం, బొగ్గు గనులలో పనిచేసే రెగ్యులర్ ఉద్యోగులకు గతంలో కోటి రూపాయలు, కాంట్రాక్ట్ కార్మికులకు 40 లక్షలు వచ్చేవని, ఈ విధంగా, రెగ్యులర్ కార్మికులకు ఇప్పుడు రెండు కోట్ల రూపాయల పరిహారం లభిస్తుందని, మరియు కాంట్రాక్ట్ కార్మికులపై ఆధారపడిన వారికి కోటి నలభై లక్షల వరకు పరిహారం లభిస్తుందన్నారు .స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సిఐఎల్ చైర్మన్, ఇతర అధికారులు, ఉద్యోగులకు డ్రెస్ కోడ్ అమలు చేసిందని బొగ్గు మంత్రి అన్నారు. బొగ్గుపై జిఎస్‌టి పెంపు దేశంలో విద్యుత్ రేట్లపై ప్రతికూల ప్రభావం చూపదని, బొగ్గుపై జిఎస్‌టి రేటును 18 శాతానికి తగ్గించడం గమనార్హం. దేశం బొగ్గు దిగుమతులను తగ్గించడానికి కట్టుబడి ఉందని , గత సంవత్సరం దిగుమతుల తగ్గింపు కారణంగా 60 వేల కోట్లు ఆదా అయ్యాయని, బొగ్గు రంగంలో సంస్కరణలు తీసుకురావడానికి , వ్యాపార సౌలభ్యాన్ని తీసుకురావడానికి అలాగే బొగ్గు బ్లాకుల వేలంలో పారదర్శకతను తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు . ముఖ్య మైన ఖనిజాలను అన్వేషించడానికి ప్రభుత్వం 32వేల కోట్లతో జాతీయ ముఖ్యమైన ఖనిజ మిషన్‌ను అమలు చేస్తోందని మంత్రి అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలను ఇందులో పాల్గొనమని ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. స్వావ లంబన భారతదేశం సంకల్పాన్ని మంత్రి సమావేశంలో పునరుద్ఘాటించారు. ప్రస్తుతం మనం నాల్గవ ఆర్థిక దేశం అని అన్నారు. మనం మూడవ దేశంగా మారే దిశగా పయనిస్తున్నామని, కోల్ ఇండియా ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దీని కోసం, మా పూర్తి దృష్టి దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచడంపై ఉందని, దేశ ఆర్థిక పురోగతి కోసం యువతకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఏవైనా మార్పులు చేస్తుందన్నారు.

# జాతీయ స్థాయి అత్య పాత్య పోటీలకు ఎన్నికైన విద్యార్థులు




**జైపూర్: సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** జైపూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి బాలబాలికల సబ్ జూనియర్ అత్య పాత్య పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు,బాలుర విభాగంలో జైపూర్ పాఠశాలకు చెందిన సునరికారి అంజిత్, బోర్లకుంట సాయిసహజ్, అర్హత సాధించినట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు గాంధార్ల సంతోష్,పిడి,రత్నం శ్రీనివాస్, పేట్, తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు జరిగే 32వ బాయ్స్ 25వ గర్ల్స్ సబ్ జూనియర్ అత్య పాత్య నేషనల్ మహారాష్ట్ర లోనీ బుల్దానాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిథ్యం వహించనున్నట్లు తెలిపారు,వీరిని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాల జైపూర్, ప్రిన్సిపల్ కోల నాగేశ్వరరావు,సీనియర్ వైస్ ప్రిన్సిపల్, స్రవంతి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మహిపాల్, ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులను అభినందించారు.

# విద్యార్థుల హాజరు, చదువు పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలి.

ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి




**లక్షెట్టిపేట,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** విద్యార్థుల హాజరు, చదువు పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల విద్యా రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడీ ) సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచడంతో పాటు వారి ప్రగతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సృజనాత్మక బోధన ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా నేటి మార్పులకు అనుగుణంగా టీచర్స్ నూతన పద్ధతుల ద్వారా బోధన చేయాలన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేలా బోధన ఉండాలన్నారు. బయో సైన్స్ మీటింగ్ గురించి పలు విషయాలపై చర్చించారు. అనంతరం భవిత సెంటర్ ను, ప్రైమరీ స్కూల్ లను సందర్శించారు. ఇటీవల హై కోర్ట్ తీర్పు ప్రకారం, విద్యార్థుల మధ్యాహ్న భోజన విషయంలో కూడా ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జీ. శైలజ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పై పభుత్వం కీలక నిర్ణయం.

.ఇకపై జరిగే బొగ్గు గనులు, ఇతర ఖనిజ గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుంది

వేలం పాటలో సింగరేణి బొగ్గుగనులు పొందితే సింగరేణికి, రాష్ట్రానికి కూడా లాభదాయకమే

వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం

వ్యాపార విస్తరణలో భాగంగా బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణి కి దక్కిన లైసెన్సు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు







**మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి పై పభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది .ఇకపై జరిగే బొగ్గు గనులు, ఇతర ఖనిజ గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుందని, వేలం పాటలో సింగరేణి బొగ్గు గనులు పొందితే సింగరేణికి, రాష్ట్రానికి కూడా లాభదాయకమే అని ,వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డు కాలమని, వ్యాపార విస్తరణలో భాగంగా బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణి కి దక్కిన లైసెన్సు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు . హైదరాబాద్ లోని డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ర్వహించిన సమావేశంలో ఆయన ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకటన చేశారు. ఇప్పటివరకు వేలంపాటలో పాల్గొనలేకపోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకులతో పాటు 60 వేల కోట్ల రూపాయాల రెవెన్యూ కోల్పోయిందని, సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందాలని, అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు, సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయన్నారు . సింగరేణి సంస్థలో పనిచేసే 40 వేల మంది కార్మికుల, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్తు, సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని నిర్ణయించామని" రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడను, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించే బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని, కొత్త బ్లాకులు సాధించాలని ర్ణయించినట్లు తెలిపారు.గతంలో సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు మొత్తం సింగరేణికి సొంతమై ఉండేవని, కానీ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలంపాట మార్గం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు కేటాయించడం ప్రారంభించిందని అయితే పలు రకాల భ్రమలు, అపోహలు, భావోద్వేగాల కారణంగా సింగరేణిని ఈ వేలంపాటలో పాల్గొనకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వేలంపాటలో పాల్గొనకుండా ఉన్నందువల్ల సింగరేణి గనుల పక్కనే ఉన్న రెండు పెద్ద బ్లాకులు సత్తుపల్లి, కోయగూడెం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, తద్వారా సింగరేణికి రూ. 60 వేల కోట్ల రెవెన్యూ ను, 15 వేల కోట్ల లాభాలను కోల్పోయిందని, ఇది చాలా ఘోర తప్పిదమని, వేలంలో సింగరేణి పాల్గొనకపోతే అది ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చుతుందని, వేలంలో ప్రైవేట్ వ్యక్తులకు బ్లాక్ లు దక్కినా రాష్ట్రానికి రాయల్టీ వస్తుందని, అదే సింగరేణి వేలంలో గనులు దక్కించుకుంటే 40 వేల మంది ఉద్యోగులు, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్ కు బాటలు వేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కి మనుగడ ఉంటుందన్నా రు. వేలంలో కేంద్రానికి వచ్చే ఆదాయం ఉండదని, దేశంలోని ఇతర రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ సంస్థలు బొగ్గు వేలంపాటలో పాల్గొని బ్లాకులు సాధిస్తున్నప్పుడు సింగరేణి కూడా పాల్గొంటే తప్పేమిటని , పైగా వేలంలో బ్లాకులు పొందినందువల్ల సింగరేణి సంస్థకు అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపం లో లాభం చేకూరనుందని అలాగే టాక్స్ ల రూపంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందన్నారు . సింగరేణి లో ప్రస్తుతం 38 గనులు ఉన్నాయని కానీ, ఈ గనులలో బొగ్గు నిల్వలు తరిగిపోతూ ఉండటం వల్ల మరో ఐదేళ్లలో పది గనులు మూతపడనున్నాయని, తద్వారా ఎనిమిది వేల మంది ఉద్యోగులు అవసరానికి మించి ఉంటారని, వారి ఉద్యోగ భద్రత కోసం కొత్త గనులు అవసరమన్నారు. ప్రస్తుతం సింగరేణి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తోందని కొత్త బ్లాకులు రానట్లయితే ఈ ఉత్పత్తి సగానికి పైగా పడిపోయే ప్రమాదం ఉందని, కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలన్న ఉద్దేశంతో ఇకపై జరిగే ఏ వేలంపాటలో అయినా సరే సింగరేణి సంస్థ పాల్గొనే విధంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. "సింగరేణి గ్లోబల్ " పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం..కేవలం బొగ్గు ఉత్పత్తిసంస్థ గానేగాక సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్తు, గ్రీన్ ఎనర్జీ రంగాలలో కూడా ప్రవేశిస్తుందన్నారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేరిట సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటులో ముందుకు సాగుతోందని, ఇందుకోసం కన్సల్టెన్సీని కూడా నియమించుకుందన్నారు. నేడు దేశీయంగా కీలక ఖనిజాలకు ఎంతో డిమాండ్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం రంగం సిద్ధం చేసిందన్నారు. ప్రపంచంలో ఎక్కడెక్కడ కీలక ఖనిజాల ఉత్పత్తికి అవకాశం ఉందో పరిశీలించడం కోసం సింగరేణి సంస్థ ఒక ఏజెన్సీని కూడా నియమించుకుందని, ఆ ఏజెన్సీ ఇచ్చే లాభదాయక సూచనలను పరిగణనలోకి తీసుకొని "సింగరేణి గ్లోబల్" పేరుతో ప్రపంచంలోని పలు దేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తిని సింగరేణి సంస్థ ప్రారంభించనుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం రాగి అన్వేషణ కు సింగరేణి ..సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇటీవల జరిగిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు లోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75 శాతం రాయల్టీతో లైసెన్సు సాధించిందని, అన్వేషణ పనులు త్వరలో ప్రారంభిస్తుందని, అన్వేషణ తర్వాత ఆ ప్రాంతంలో ఎవరు ఆ గనులను చేపట్టిన సరే ఆ గనుల పూర్తి కాలం వరకు 37.75 రాయల్టీని సింగరేణికి చెల్లిస్తూ ఉంటారని, ఇది సింగరేణి కి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ, సింగరేణి ప్రస్తుత గనులు, బొగ్గు ఉత్పత్తి, ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సింగరేణి సంస్థలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం, నైపుణ్యం కలిగిన కార్మికులు, అధికారులు ఉన్నారని, అయితే బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల ఇది సాధ్యం కావడంలేదని, ఇకపై వేలంపాటలో పాల్గొనటానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల కొత్త బ్లాకులను సింగరేణి సంస్థ చేపట్టడానికి అవకాశం ఏర్పడిందని, ఇందుకు సింగరేణి సంస్థ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన తన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విఓఏ ల సమీక్షా సమావేశం




**కాసిపేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** కాసిపేట మండల కేంద్రం లోని స్త్రీ శక్తి భవనం లో శుక్రవారం అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య విఓఏ లకు రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త సంఘాల (వృద్ధుల, వికలాంగుల, కిశోర బాలికల ) ఏర్పాటు మహిళా శక్తి (కోడి పిల్లల పెంపకం మొబైల్ ఫిష్ అవుట్ లెట్ గొర్రెల/మేకల పెంపకం) కార్యక్రమాలు బ్యాంక్ లింకేజ్, స్త్రీనిధి 2వ విడత స్కూల్ యూనిఫామ్స్ ఎన్ ఎఫ్ బి ఎస్ (జాతీయ కుటుంబ ప్రయోజన పథకం), తదితర అంశాల పై రివ్యూ తీసుకున్నారు. అనంతరం డిపియం అన్నాజీ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ పొందిన వారు యూడీఐడి కార్డు కలిగి ఉండాలని అర్హత ఉన్న వికలాంగులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంపులకు హాజరు కావాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఎపియం రాజ్ కుమార్ సిసి లు విఓఏ లు ఎమ్మెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్య పాత్య పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి బాలబాలికల సబ్ జూనియర్ అత్య, పాత్య పోటీల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన ఎస్ అంజిత్, బి సాయి సహజ్, టీ వైష్ణవి, ఆర్ అక్షిత నలుగురు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు అత్య, పాత్య అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, జనరల్ సెక్రెటరీ పెద్దపల్లి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు కనపర్తి రమేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఈనెల 19 నుంచి 21 వరకు మహారాష్ట్రలోని బుల్డన లో జరిగే 32వ బాయ్స్, 25వ గర్ల్స్ సబ్ జూనియర్ అత్య, పాత్య నేషనల్ జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు గంధర్ల సంతోష్ పిడి, పసునుటి విశాల పిడి క్రీడాకారులను అభినందించారు.

## సిర్పూర్(టి)లో నిన్న అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం

చిన్నపాటి గొడవల కారణంగా బంధువుల ఇంటికి వెళ్ళగా

ఫోన్ లొకేషన్ ఆధారం గా గుర్తించి కుటుంబ సభ్యుల కు అప్పజెప్పిన ఎస్సై కమలాకర్



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్:బిబి** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లం కేంద్రంలోని ఓ వాడకు చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్న సందర్భంలో ఈరోజుఎస్ఐ కమలాకర్, యువతి ఫోన్ నెంబర్ లొకేషన్ ఆధారం గా గుర్తించారు.ఇంట్లో చిన్న పాటి గొడవల కారణంగా లక్ష్మీపూర్ గ్రామంలో వారి బంధువుల ఇంటికి వెళ్లి వెళ్లిపోగా యువతి ఫోన్ నెంబర్ లొకేషన్ ద్వారా పోలీస్ సిబ్బందితో కలిసి వారి బంధువుల ఇంటికి పంపించి వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని ఎస్సై కమలా కర్ తెలిపారు.

# సింగరేణి పరిశ్రమ పరిరక్షణ-కార్మిక హక్కుల హక్కుల సాధన కోసం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గోలేటి కార్యాలయం ముందు "మహా ధర్నా"

మండ రమాకాంత్ కోల్ ఫెడరేషన్ ఆల్ ఇండియా సెక్రెటరీ



**రెబ్బెన, సెప్టెంబర్12( ప్రజా జ్యోతి )** దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ- హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఆందోళన/ప్రజా ఆందోళన కార్యక్రమాలు జులై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు నిర్ణయం. తేది 12.09.2025న సాయంత్రం 4.30 గంటలకు జనరల్ మేనేజర్ కార్యాలయం గోలేటి ముందు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మహాధర్నా కార్యక్రమం ముఖ్యఅతిథిగా మండ రమాకాంత్ కోల్ ఫెడరేషన్ ఆల్ ఇండియా సెక్రెటరీ గారు మాట్లాడుతూ దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరి దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జులై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల సింగరేణి సమస్యలను పరిష్కారంరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి నూతన బొగ్గు బావుల ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.42,739 కోట్లు వెంటనే చెల్లించాలని, బొగ్గు ఉత్పత్తిలో 50 శాతం పర్మనెంట్ కార్మికుల ద్వారా తీయాలని డిమాండ్ చేసినారు. సంస్థ పరంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలపైన 40 శాతం వాట వెంటనే చెల్లింపు తేదీని ప్రకటించి పంపిణీ చేయాలని డిమాండ్ చేసినారు. దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారముగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలి,ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేసినారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు, సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సింగరేణి క్వాటర్లు కేటాయించాలని డిమాండ్ చేసినారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికుల మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. జాతీయ సంపదను తీయుటలో కాలుష్య నివారణ పెరుగుతున్న క్రమంలో కాలుష్య నివారణకు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినారు. సింగరేణి కార్మికులకు ప్రతి కార్మికునికి 250 గజాల భూమి యాభై 50 లక్షల వడ్డీ లేని రుణం సొంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేసినారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ ఉన్న రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లను విడుదల చేయాలని తద్వారా నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసినారు. బిజెపి సీనియర్ నాయకులు కేసరి ఆంజనేయులు గౌడ్. లగిశెట్టి కమలాకర్ సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర కార్యదర్శి, తాళ్లపల్లి రాములు అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. కుంటాల శంకర్ మద్దూరి రాజు యాదవ్ ఉప్పుట్ల చెందు ,పెద్దబోయిన మహేష్, నంది శేఖర్ జటంగుల శ్రీశైలం. పార్వతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయం



బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి:** విద్యార్థి స్థాయి నుండి ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లిలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల,బాలుర వసతి గృహంలో గతంలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, సంక్షేమ వసతి గృహంలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు చిన్నతనంలోనే ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రయత్నించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు కళాశాల సమయంలో ఉన్నత ఉద్యోగాలలో పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అధికారులను పూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పూర్వ విద్యార్థులైన సన్మాన గ్రహీతలను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు జి. విలాస్ (టీచర్), సిహెచ్. రాజన్న (కానిస్టేబుల్ ), జి. ప్రదీప్ (కానిస్టేబుల్ ), జి. వెంకట స్వామి (కానిస్టేబుల్), డి శ్రీకాంత్ (కానిస్టేబుల్), సిహెచ్. శ్రీనివాస్ (కానిస్టేబుల్), డి.సుగుణాకర్ (జూనియర్ అసిస్టెంట్), వి.వికాస్ (జూనియర్ లైన్మెన్), ఏ.సాయి కృష్ణ (జూనియర్ లైన్మెన్) లను సత్కరించారు.ఈకార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి జి. వెంకటేశం,వసతి గృహ సంక్షేమ అధికారిని సరిత, వసతి గృహ అధికారులు శ్రీనివాస్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మంచిర్యాలలో విద్యుత్ సరపరా ఉండదు




**మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాలలోని రాంనగర్, రాజీవ్ నగరి లలో గల సబ్ స్టేషన్ ల పరిధిలో నేడు విద్యుత్ సరపరాకు అంతరాయం కలుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరపరా ఉండదని ,కావున పట్టణంలోని వినియోగదారులు సహకరించాలని కోరారు .

# సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ని కలిసి పలు సమస్యల పై మెమోరాండం ఇచ్చిన



ఎచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

**మంచిర్యాల, 12, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):** ఎచ్. ఎం. ఎస్. గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన శ్రీమతి కల్వకుంట్ల కవిత మొదటి సారి సింగరేణి సీఎండీ బలరాం నాయక్ తో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భం గా కార్మికులు ఎదురుకుంటు న్న పలు సమస్యల పై సీఎండీ తో కవిత, రియాజ్ అహ్మద్ లు చర్చించారు.సీఎండీ కి వారు ఇచ్చిన మెమోరాండం లో అంశాల ప్రకారం..తక్షణమే సింగరేణి యాజమాన్యం కు వచ్చిన లాభాలను ప్రకటించి 35 శాతం కి తగ్గకుండా లాభాలో వాటాను కార్మికులకు అందజేయాలన్నారు. ఇటీవలే మెడికల్ బోర్డు మూలంగా నష్టపోయిన 54 మంది కార్మికుల కు వెంటనే రీ మెడికల్ బోర్డు నిర్వహించి వారికి న్యాయం చేయాలని దానితో పాటు గతంలో లాగా మెడికల్ బోర్డు నిర్వహణ ప్రతి నెల రెండు సార్లు నిర్వహించా లని కోరారు ఇప్పటికే మెడికల్ బోర్డు పెండింగ్ లో ఉండడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు 10 వ తరగతి అనే సాకుతో పెండింగులో పెట్టిన ఉద్యోగాల ను వెంటనే ఇవ్వాలని ఎలాంటి చదువు లేకున్నా డిపెండెంట్లకు ఉద్యోగం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న క్లరికల్ పరీక్ష ను నిర్వహించాలని, పరీక్షకు సిద్ధం అయినా అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. నిమ్స్ టారిఫ్ పేరిట నాణ్యమై న వైద్యం అందలేకపోతుందని దీని స్థానంలో సిజిహెచ్ఎస్ పాలసీ ని అమలు చేసి కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. భూనిర్వాసి తులకు కంపెనీ లో ఉద్యోగం ఇచ్చే విధంగా పాలసీ చేయాల ని కోరారు. గతంలో 600 మంది భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశం కల్పించిన విధంగా ఇతరులకు కూడా ఉద్యోగం ఇవ్వాలన్నారు. 190/240 నిండిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ గా రెగ్యులరైజ్ చేయాలని, మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించి పెండింగులో ఉన్న వారికి ఉద్యోగం ఇవ్వాలని, ఇటీవలే మారుపేర్ల విషయం లో డిస్మిస్ చేసిన కార్మికులను వెంటనే మళ్లీ విధిలోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పెర్క్ అలవెన్సు పై టాక్స్ రద్దు చేయాలని, ప్రతి ఏరియాలో సీబీఎస్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని ఇంకా అనేక సమస్యల పై చర్చించారు. సానుకూలంగా స్పందించిన సీఎండీ త్వరలోనే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన రఘునాథ్ ఎరవెల్లి కి మంచిర్యాల లో ఘన స్వగతం





బారీ గా ర్యాలీ ని నిర్వహించిన నాయకులు ,కార్యకర్తలు

గజమాలతో స్వాగతం

**మంచిర్యాల 12,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత చేపట్టిన మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి మొదటి సారిగా మంచిర్యాల జిల్లాకి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం మంచిర్యాల లో ఘనంగా స్వాగతం పలికారు . బారీగా ర్యాలీని నిర్వహించిన నాయకులు ,కార్యకర్తలు గజమాలతో స్వాగతం ఆయనను గౌరవించారు .బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన మొదటగా రఘునాథ్ కు జైపూర్ మండలం ఇందారం గోదావరి వంతెన వద్ద బీజేపీ శ్రేణులతో ఘన స్వాగతం పలికారు .అనంతరం శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద బి.ఎం.ఎస్ నాయకులతో కలిసి సింగరేణి కార్మికుని విగ్రహానికి పూలమాల వేశారు .శ్రీరాంపూర్ నుంచి సీసీసీ కార్నర్ వరకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు . ఇక్కడ ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ద్వారా రఘునాథ్ మంచిర్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలో వద్ద ఉన్న హనుమాన్ విగ్రహం వద్ద మొదటగా పూజలు చేసిన అనంతరం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ , ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత ల తో కలిసి రఘునాథ్ ఐబి చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలకు రఘునాథ్ కు బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ గజ పూలమాల తో స్వాగతం పలికారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో రఘునాథ్ వెరబెల్లి కి ఏర్పాటు చేసిన అభినందన సభ వద్దకు తీసుకెళ్ళారు .

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదులు, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, డి.ఈ.యు.యు.ఐ.డి.సి. ఎ.ఈ. వినయ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున విద్యార్థులకు ఎలాంటి సీజనల్ వ్యాధులు, ఎలర్జీ ఇతర లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన తయారీ సమయంలో తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాష్నే ఈద్ మిలాద్ నబీమిలాద్ ఉన్ నబీ సందర్భంగా

మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో జ్యూస్, పండ్ల పంపిణీ

నాయకులతో కలిసి పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ సయ్యద్ ఖీజర్ హుస్సేన్



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్:**బిబి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో ఘనంగా జాష్నే ఈద్ మిలాద్ నబీ పండగ ను పురస్కరించుకొని అట్టి సందర్భంలో శుక్రవారం జుమ్మా ప్రత్యేక్యా ప్రార్థనల అనంతరం ముస్లిం యువ కులు భారీ ర్యాలీ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యం లో జూస్,పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ సయ్యద్ ఖిజార్ హుస్సేన్ ఆధ్వ ర్యంలో టెంటు వేసి నాయ కులతో కలిసి పండ్లు జ్యూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షిండే లాలాజీ,షేక్ వసీం, కారం నాని, బోర్ కుట్ మోహన్, మొహమ్మద్ ఇఫ్ఫత్ హుస్సేన్, మచ్చ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

గుగ్లోత్ రాములు నాయక్

**కొమురం భీం ఆసిఫాబాద్ :** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న ఐటిడిఏ ప్రాంతాల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు రోజువారీ వేతన ఉద్యోగులు ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు దిగారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగ్లోత్ రాములు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “వెన్నుదన్నులా పని చేస్తున్న కార్మికుల వేతన పరిస్థితులు దయనీయంగా ఉన్నాయి. పదే పదే భరోసాలు ఇచ్చిన ప్రభుత్వానికి గట్టి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది” అన్నారు.సమ్మె వల్ల ఏర్పడుతున్న సమస్యలు పాఠశాలలు, వసతిగృహాల్లో ఆహార ఏర్పాట్లు స్తంభించాయి వంట, వడ్డన వంటి పనుల కోసం పని చేయగల కార్మికులు లేరు. ఉపాధ్యాయులు బోధించడానికి నియమితులు? వంట చేయడానికి కాదు. భోజన విషయంలో ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి” అన్నారు.గత అనుభవాలు? భవిష్యత్తు హెచ్చరికలు గతంలో కార్మికుల సంఖ్య ఉన్నప్పటికీ ఆహార విషబాధ కేసులు చోటు చేసుకున్నాయి.ఇప్పుడు కార్మికులే లేనప్పుడు, విద్యార్థుల భద్రతను ఎలా నిర్ధారిస్తారు?” అని ప్రశ్నించారు.ఈ విషయంలో ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను బలిపశువులుగా చేయొద్దని హితవు పలికారు.

## విధుల్లో చురుకుదనం చూపించాలి

**కమాన్ పూర్:** విధుల్లో చురుకుదనం చూపెట్టాలని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. గ్రామ పరిపాలన అధికారులుగా నియమితులై వారు తహసిల్దార్ ముస్త్యాల వాసంతి వద్ద శుక్రవారం తమ ఉద్యోగ చేరిక రిపోర్టును అందించారు. ఇందులో కారంగుల రవీందర్ (పేరా పల్లి) భూక్య జ్యోతి (నాగారం) దుర్గం నాగరాజు (రొంపి కుంట) క్లస్టర్లను కేటాయించారు.